క్లుప్తంగా

పెన్షనర్ల సమస్యలపై తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న రిటైర్డు పెన్షనర్ల యూనియన్ నాయకులు

అడ్డతీగల: 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని రిటైర్డు పెన్షనర్ల యూనియన్ నాయకులు స్థానిక తహసీల్దార్ సూర్యారావు వినతి పత్రాన్ని సమర్పించారు. రిటైర్డు పెన్షనర్ల యూనియన్ అధ్యక్షురాలు సూర్యకాంతం అధ్యక్షతన రిటైర్డు పెన్షనర్ల యూనియన్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం వాటి పరిష్కారాన్ని కోరుతూ తహసీల్దార్‌ను కలిశారు. కార్యదర్శి ఎ.రామారావు, కోశాధికారి ఎం.వి.వి. బాలయోగి, అడ్డతీగల సబ్ టెజరీ పరిధిలో పెన్షనర్లు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ దృష్టికి మండల సమస్యలు



జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్రకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

జి.మాడుగుల: మండలంలో 17 పంచాయతీల్లో నెలకొన్న ప్రజా సమస్యలను ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర దృష్టికి సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు సురభంగి రామకృష్ణ, గౌరవాధ్యక్షుడు కిముడు రాంబాబు, ఎంపీటీసీలు గబ్బాడి సన్యాసిదొర, కూడా చిన్నారావు తీసుకెళ్లారు. విశాఖపట్నంలో జెడ్పీ చైర్‌పర్సన్ కార్యాలయంలో సోమవారం ఆమెను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17 పంచాయతీల్లో అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించాలని కోరారు. దీనికి చైర్‌పర్సన్ సానుకూలంగా స్పందించి గిరిజన ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) నాయకుడికి ఘన నివాళి



ప్రసంగిస్తున్న సీపీఐ(ఎంఎల్) నాయకుడు దూలన్న

రంపచోడవరం/ గంగవరం: సీపీఐ (ఎంఎల్) సీనియర్ నాయకుడు బచ్చల రమేష్ ఏడో వర్ధంతి కార్యక్రమం స్థానిక ఏంజిల్స్ భవన్‌లో నిర్వహించారు. రమేష్ అందించిన ఉద్యమ స్ఫూర్తి, ఆయన అందించిన సేవలు అందరికీ ఆదర్శం కావాలని సీపీఐ(ఎంఎల్) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి దూలన్న తెలిపారు. రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎంఎల్) నాయకులు పల్లాల లచ్చిరెడ్డి, బాలురెడ్డి, పి.అనసూయ, చిలకమమ కె.మురళీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నూకాలమ్మ గరగ నృత్యాలు



గ్రామదేవత నూకాలమ్మ గరగ నృత్యాలు

రాజవొమ్మంగి: స్థానిక గ్రామదేవత నూకాలమ్మ జాతర నేపథ్యంలో ఆదివారం రాత్రి నుంచి గరగ నృత్యాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. డప్పువాయిద్యాల నడుమ అమ్మవారి ప్రతి రూపాలైన గరగలను యువకులు తలపై పెట్టుకుని నృత్యాలు చేశారు. ఈ గరగ నృత్యాలు ఈ నెల 29వ తేదీ వరకు రోజూ గ్రామంలో రాత్రి జరుగుతాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారి తిరునాళ్లు ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీగా జరుగుతాయని తెలిపారు. అమ్మవారి జాగారాలు నేపథ్యంలో ఊరంతా రంగురంగుల విద్యుద్దీపాలతో, తోరణాలతో అలంకరించారు.

అగ్ని ప్రమాదంలో 15 మేకలు మృతి

బుచ్చెయ్యపేట : రాజుపాలెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 15 మేకలు మృతి చెందినట్టు పశువైద్యాధికారులు గుర్తించారు. ఆదివారం సాయంత్రం గ్రామానికి చెందిన తండ్రీ కొడుకులు నమ్మి పైడయ్య, చిలుకులకు చెందిన మూడు పాకలు కాలిపోగా పాకలో మేకలు సజీవ దహనమయ్యాయి. సోమవారం రాజాం పశువైద్యాధికారి రాము బగాది తమ సిబ్బందితో వెళ్లి మృతి చెందిన మేకలను గుర్తించి మేకలకు శవ పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు.

పది పరీక్షలు ప్రారంభం

- మొదటి రోజు ప్రశాంతం
- పరీక్ష కేంద్రాల్లో సదుపాయాల కరువు
- కాలినడకన పరీక్ష కేంద్రాలకు వెళ్లిన గురుకుల విద్యార్థులు

కాలినడకన పరీక్ష కేంద్రాలకు..

పెదబయలు గురుకుల పాఠశాలకు చెందిన 82 మంది విద్యార్థులు జెడ్పీ, ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాల కేంద్రాలకు వెళ్లాల్సి ఉంది. వీరికి నిర్వాహకులు ఎలాంటి వాహనాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రెండు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి పరీక్షలు రాసి మరలా ఎండలో తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. తురకలవలస ఆశ్రమ బాలికల పాఠశాల నుంచి 53 మంది విద్యార్థినులు ఆర్టీసీ బస్సులో వచ్చారు. గురుకుల కేంద్రంలో పరీక్షలు రాసే విద్యార్థినులను రోగులపేట జంక్షన్‌లో దింపారు. దీంతో పరీక్ష టైం అవుతుందని కొండదారి(అడ్డదారి)లో చేరుకున్నారు. జెడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రంలో తాగునీటి సదుపాయం కల్పించలేదు.



అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రం గేటు వద్ద విద్యార్థులు



పెదబయలు: అడ్డదారిలో గురుకుల కేంద్రానికి నడిచి వెళ్తున్న తురకలవలస విద్యార్థినులు



పెదబయలు: జెడ్పీ పరీక్ష కేంద్రంలో నోటీసు బోర్డులో నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు



రాజవొమ్మంగి: పరీక్ష కేంద్రానికి వచ్చిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థిని దేవి



పెదబయలు:రెండు కిలోమీటర్లు దూరం నడిచి వస్తున్న పెదబయలు గురుకుల విద్యార్థులు

పెదబయలు: మండలంలో పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు అవస్థలు పడ్డారు. పెదబయలు గురుకుల పాఠశాల కేంద్రంలో 220 మందికి 217 మంది హాజరయ్యారు. జెడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రంలో 119 మందికి 217 మంది, పెదబయలు గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల–1 కేంద్రానికి 178 మందికి 175 మంది హాజరయ్యారు. 8 మంది గైర్హాజరయ్యారు. పెదబయలు బాలికల ఆశ్రమ పాఠశాల కేంద్రం ఆవరణలో స్థానిక పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించారు. విద్యార్థినులను మహిళా పోలీసు తనిఖీలు చేశారు. మూడు కేంద్రాల వద్ద పోలీసు గస్తీ ఏర్పాటు చేశారు.

అనంతగిరి(అరకులోయ టౌన్): అనంతగిరి మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో మొత్తం 186 మందికి 181 మంది హాజరయ్యారు. అనంతగిరి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో 169 మందికి 167 మంది, శివలింగపురం ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో 188 మందికి 186 మంది, కేజీబీవీలో 174 మందికి 172 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం 717 మందికి 706 మంది పరీక్షలు రాశారని, 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో కె. బాలాజీ తెలిపారు. అనంతగిరి, శివలింగపురం పరీక్ష కేంద్రాల్లో మొత్తం 17 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

హుకుంపేట: మండలంలోని 4సెంటర్లలో 10వ తరగతి పరిక్షలు ప్రసాంతంగా జరిగింది. 10పరిక్షలకు మొత్తం 650 మంది విద్యార్థులు పరిక్షలు రాయాల్సి ఉండగా 645మంది పరిక్షలకు హాజరైయ్యారు. పరిక్ష కేంద్రాంలో పోలిసు బందోబస్తు ప్రతిష్ఠంగా నిర్వహించారు. బాకురు పరిక్ష కేంద్రాంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చెయాల్సి ఉండగా పరిక్షలు మొదటి రోజు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలేదు.

గంగవరం: స్థానిక రెండు పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఆయా కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి, ఎంపీడీవో లక్ష్మణరావు, ఎంఈవో మల్లేశ్వరరావు పరిశీలించారు. మండలంలో ఏడు ఉన్నత పాఠశాలలకు చెందిన 311 మంది పరీక్షలకు హాజరయ్యారు.

అరకులోయలో ఆరుగురు విద్యార్థులు గైర్హాజరు

అరకులోయ టౌన్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 134 మందికి శత శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. కంఠబౌంషుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో 160 మందికి 159 మంది, ఏపీ గురుకులం బాలుర పాఠశాలలో 140 మందికి 138 మంది, రవ్వలగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో 159 మందికి 156 మంది, కొత్తభల్లుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో 165 మందికి శతశాతం మంది హాజరయ్యారని, మొత్తం 758 మందిలో ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ఎంఈవో వంతాల త్రినాథరావు తెలిపారు. కొత్తభల్లుగుడలోని పరీక్ష కేంద్రంలో 9 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసి, 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

చింతూరులో ఆరుగురు

చింతూరు: పదో తరగతి పరీక్షలకు తొలిరోజు ఆరుగురు గైర్హాజరైనట్లు ఎంఈవో లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని చింతూరులో జెడ్పీహెచ్‌ఎస్, ఏజీహెచ్‌ఎస్ నర్సింహాపురం, గురుకుల పాఠశాల, మోతుగూడెం జెడ్పీహెచ్‌ఎస్ కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నట్లు తెలిపారు. తొలిరోజు పరీక్షకు 559 మందికి గాను 553 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

కూనవరం: స్థానిక జెడ్పీ హైస్కూల్, నర్సింగపేట ఆశ్రమ హైస్కూల్‌లో సోమవారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జెడ్పీ పరీక్ష కేంద్రంలో 133 మంది విద్యార్థులకుగాను 131 మంది హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరయ్యారని ఎంఈవో-2 లక్ష్మయ్య తెలిపారు. నర్సింగపేట ఏజీహెచ్‌ఎస్ హైస్కూల్లో 112 మంది విద్యార్థులకు గాను 108 మంది హాజరుకాగా, నాలుగురు గైర్హాజరయ్యారన్నారు. కూనవరం కేంద్రంలో వీఆర్‌పురం మండలానికి చెందిన అబ్బులు చీఫ్ సూపరింటెండెంట్‌గాను శిరమయ్య డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. నెల్లిపాక హైస్కూల్ హెచ్‌ఎం చంద్రయ్య నర్సింగపేట పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్ గాను, కె. రత్తయ్య డిపార్ట్‌మెంటల్ అధికారిగా వ్యవహరించారు, ఈ రెండు కేంద్రాల్లో 17 మంది ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

మొదటిరోజు ముగ్గురు

ఎటపాక: మండలంలోని పది పాఠశాలలకు చెందిన 299 మంది విద్యార్థులు రెండు కేంద్రాల్లో పది పరీక్షలు రాశారు. గౌరీదేవిపేట, కేఎస్ పురం కేంద్రాలకు ఉదయం 8గంటలకే చేరుకున్నారు. విద్యార్థుల హాల్‌టికెట్ల పరిశీలన తర్వాత 9 గంటల నుంచి పరీక్ష హాల్లోకి అనుమతించారు. కేంద్రాల వద్ద తాగునీరు ఏర్పాటు చేయటంతోపాటు వైద్య శిబిరాలను, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మొదటి రోజు తెలుగు పరీక్షకు గౌరీదేవిపేటలో 136 మందికి గాను ఒకరు, కేఎస్ పురం పరీక్ష కేంద్రంలో 162 మందికి ఇద్దరు గైర్హాజరైనట్లు ఎంఈవో రాజులు తెలిపారు. గౌరీదేవిపేట కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

సీలేరు: గూడెం కొత్తవీధి మండలం సీలేరులో పది పరీక్షలు ప్రారంభమయ్యాయి. డీఏవీ స్కూల్ నుంచి 27 మంది, ఆశ్రమ పాఠశాల నుంచి 37 మంది, జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 33 మంది, గురుకుల పాఠశాల నుంచి 56 మంది మొత్తం 153 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇద్దరు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రం వద్ద హెల్త్ అసిస్టెంట్లను నియమించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా సీలేరు ఎస్సై రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ సిబ్బందితో పోలీసు బందోబస్తు పటిష్టంగా నిర్వహించారు.

అడ్డతీగల: మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల కేంద్రంలో 177 మందికి శత శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. స్థానిక ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో 187 మంది విద్యార్థులకు 186 హాజరయ్యారు. ఈ రెండు కేంద్రాల్లో 364 మంది విద్యార్థులకుగాను 363 మంది హాజరు కాగా, ఒకరు గైర్హాజరయ్యారని ఎంఈవో శ్రీనివాసరావు తెలిపారు. తహసీల్దార్ సూర్యారావు పరిశీలించారు. ఎస్సై వినోద్ బందోబస్తు నిర్వహించారు.

జి.మాడుగుల: మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలో నిఘాతో సోమవారం పది పరీక్షలు ప్రారంభమయ్యాయి. జీఎం కొత్తూరు కేంద్రంలో 150 మందికి గాను 149 మంది, గురుకులం పాఠశాలలో 190 మందికి శత శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేంద్రంలో 100 మంది విద్యార్థులకు గాను, 97 మంది, గాంధీనగరంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల కేంద్రంలో 137 మందికిగాను 136 మంది విద్యార్థులు హాజరైనట్టు ఎంఈవో సిహెచ్ బాబూరావు పడాల్ తెలిపారు.

అసౌకర్యాల నడుమ పరీక్షలు

డుంబ్రిగుడ: పదో తరగతి పరీక్షల్లో అసౌకర్యాల నడుమ జరుగుతున్నాయి. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలుర ఆశ్రమ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయలేదు. బాలికల ఆశ్రమ పాఠశాలలో 10 గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలోని గదులు చెత్తా చెదారాలతో దర్శనమిచ్చాయి. పాఠశాల యాజమాన్యం శుభ్రం చేయించకుండా వదిలేయడంతో విద్యార్థులు అసౌకర్యానికి గురయ్యారు. గదుల్లో విద్యుత్, ఫ్యాన్ సౌకర్యాలు లేక ఉక్కపోతకు గురై పరీక్ష రాశారు.

చింతపల్లి: తొలి రోజు పరీక్షకు 685 మందిగాను 666 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. స్థానిక జెడ్పీ కేంద్రంలో 180, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల -1లో 175 మంది, బాలురు -2లో 150, బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో 161 మంది హాజరయ్యారు. 19 మంది గైర్హాజరయినట్టు ఎంఈవో ప్రసాద్ తెలిపారు. సమస్యాత్మక కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు.

ముంచంగిపుట్టు: జోలాపుట్టు పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ముంచంగిపుట్టులో బాలిక పాఠశాల-1, 2తో పాటు జోలాపుట్టు జెడ్పీ పాఠశాలలో కలిపి మూడు పరీక్ష కేంద్రాల్లో మొదటి రోజు 483 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, 478 మంది హాజరయ్యారని, ఐదుగురు గైర్హాజరయ్యారని ఎంఈవో కృష్ణమూర్తి తెలిపారు. స్థానిక ఎస్‌ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాజవొమ్మంగి: మండలంలోని నాలుగు కేంద్రాల్లో మొత్తం 461 మంది రెగ్యులర్, ఒక ప్రైవేటు విద్యార్థి పరీక్ష రాయాల్సి ఉండగా ముగ్గురు గైర్హాజరైనట్లు ఎంఈవో సూరయ్యరెడ్డి తెలిపారు. రాజవొమ్మంగి బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో చదువుతున్న ప్రత్యేక అవసరాల గల విద్యార్థిని గమ్మెల దేవి పరీక్షకు హాజరైంది. ఆమె తరఫున అదే పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని ఎస్. కుసుమ పరీక్ష రాసింది.

గూడెంకొత్తవీధి: తెలుగు పరీక్షకు గూడెంకొత్తవీధిలోని ఎ. సెంటర్‌లో 225 మంది, బి. కేంద్రంలో 148, కేజీబీవీలో 185 విద్యార్థులు హాజరయినట్టు ప్రధానోపాధ్యాయిని పల్లవి తెలిపారు. అన్ని కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

వై.రామవరం: మండలంలోని యార్లగడ్డ గ్రామ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల కేంద్రంలో మొదటి రోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఇక్కడ మొత్తం 164 మందికిగాను 163 మంది మాత్రమే హాజరైనట్లు హెచ్‌ఎం మద్దికొండ ఝాన్సీ లక్ష్మి తెలిపారు. సీఎస్‌గా బి. చిన్నబాబు, డీవోగా ఎం కరుణావిలాస్, సిట్టింగ్ స్క్వాడ్ అధికారిగా ఏఓ ఉషారాణి వ్యవహరించారు.

పరీక్ష కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

కొయ్యూరు: పరీక్షలు ప్రారంభమైన కొద్దిసేపటికే **ఫ్లయింగ్ స్క్వాడ్** తనిఖీలు చేసింది. రాజవొమ్మంగి **ఎంఈవో** సత్యనారాయణదొర ఆధ్వర్యంలో **కొయ్యూరు** గురుకుల పాఠశాలను **మొదట తనిఖీ చేసింది.** విద్యార్థుల వద్ద స్లిప్‌లు **ఉంటాయన్న అనుమా**నంతో ఆయన బాలికలు, **బాలుర జేబులను త**నిఖీ చేయించారు. ప్రతీ **గదిని పరిశీలించారు.** అనంతరం కొయ్యూరు **ప్రభుత్వోన్నత పా**ఠశాల, బాలుర ఆశ్రమ **పాఠశాలలో తనిఖీలు** నిర్వహించారు. ఎంత **మంది విద్యార్థులు ప**రీక్షలు రాస్తున్నారో **ఎంఈవో రాంబాబు** స్క్వాడ్‌కు వివరించారు. **మొత్తం మూడు కేంద్రా**ల్లో 671 మంది పరీక్షలు **రాయాల్సి ఉండగా,** వారిలో ముగ్గురు గైర్హాజరయ్యారని **ఎంఈవో** తెలిపారు. ప్రభుత్వోన్నత పాఠశాలలో ఒకరు, గురుకులం కేంద్రంలో ఇద్దరు రాయలేదన్నారు.



కొయ్యూరు: గురుకులంలో తనిఖీ అనంతరం బయటకు వస్తున్న స్క్వాడ్ సత్యనారాయణ దొర, పక్కన కొయ్యూరు ఎంఈవో రాంబాబు



పెదబయలు ఆశ్రమ బాలికల పాఠశాల కేంద్రంలో విద్యార్థులను తనిఖీలు చేస్తున్న పోలీసులు



ఎటపాక: కేఎస్ పురం కేంద్రంలో తనిఖీ చేసి లోపలికి పంపుతున్న ఉపాధ్యాయులు



సీలేరు: పరీక్షలు రాయడానికి వెళ్తున్న విద్యార్థులు



అడ్డతీగల జిల్లా పరిషత్ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థుల కోలాహలం



జి.మాడుగుల పాఠశాల కేంద్రం వద్ద విద్యార్థులు



ముంచంగిపుట్టులో పరీక్ష రాసి బయటకు వస్తున్న పదో తరగతి విద్యార్థులు



గూడెంకొత్తవీధి కేంద్రం వద్ద హడావిడి



డుంబ్రిగుడ: ఫ్యాన్ లేని పరీక్ష కేంద్రంలోని గది



డుంబ్రిగుడ: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెత్తా చెదారంతో గది



డుంబ్రిగుడ: బాలిక ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా



వై.రామవరం: యార్లగడ్డ బాలికల పాఠశాల కేంద్రానికి వెళ్తున్న విద్యార్థులు



చింతపల్లి: విద్యార్థులను తనిఖీలు చేసి పంపుతున్న పోలీసులు

మీకోసంలో సమస్యల పరిష్కారం



చింతపల్లిలో వినతులు స్వీకరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ చంద్రశేఖరరావు



జి.మాడుగులలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తహసీల్దార్ రాజ్‌కుమార్

చింతపల్లి: మీకోసం కార్యక్రమంలో సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండల కేంద్రంలోనూ సోమవారం మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

7 అర్జీల స్వీకరణ

జి.మాడుగుల: మండలంలో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న మీకోసం (పీజీఆర్‌ఎస్)సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో డేవిడ్‌రాజ్, తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. పలు గ్రామాల నుంచి భూ సంబంధిత సమస్యలపై 7 అర్జీలు స్వీకరించినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఈశ్వరరావు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

28 నుంచి ఆదివాసీ గిరిజన వేదాంత తత్వప్రబోధాలు

పెదబయలు: ఉగాది సందర్భంగా మండలంలోని గోమంగి పంచాయతీ సరియాపల్లి, కుమ్మరివీధి గ్రామాల సమీపంలో ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు 77వ ఆదివాసీ గిరిజన వేదాంత తత్వప్రబోధాలు నిర్వహించనున్నట్లు సద్గురువులు కుంబిడి సత్యనందస్వామి, లోచలి భగీరానందస్వామి, గురుభక్తులు కొమ్మ కొండబాబు తెలిపారు. సద్గురువులు గొర్లె నాగయ్యాచార్యులు, కాకా నారాయణదాసు, గౌరగల కాంతనందస్వామి హాజరవుతారన్నారు. తత్వ పరీక్షలు, సంధి ఫలములు పరిపూర్ణ ఉపదేశములు, పూజా విధానం, హరి భజనలు మొదలగు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, భక్తులు హాజరు కావాలని కోరారు.

21న మెగా రక్తదాన శిబిరం

పాడేరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వనుము చిట్టిబ్బాయ్ సోమవారం తెలిపారు. రక్తదానం ఉపయోగాలపై విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరై రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

పీఎం జన్‌మన్ గృహాల యూనిట్ ధర పెంచాలి



పెదబయలు తహసీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు, లబ్ధిదారులు

పెదబయలు: పీఎం జన్‌మన్ పథకం ఇళ్ల యూనిట్ ధరను రూ.10 లక్షలకు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి బొండా సన్నిబాబు, లబ్ధిదారులు సోమవారం స్థానిక తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఒక్క ఇల్లుకు రూ.2.39 లక్షలు చెల్లిస్తున్నారని, ప్రస్తుతం పెరిగిన ధరలతో చూస్తే ఇసుక, ఇనుము, సిమెంట్, ఇటుక కొనుగోలు భారమైందన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన స్థలాలు ఇళ్లు మంజూరు చేయాలని, నిర్మాణానికి ఉచితంగా ఇసుక ఇవ్వాలని కోరారు. సీతగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని 11 గ్రామాలతోపాటు పెదబయలులో వీధిలైట్లు వేయాలని వినతి పత్రంలో కోరారు. సునీల్‌కుమార్, బుజ్జిబాబు, సాగర్, కుమారి, మణి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పిస్తున్న గిరిజన సంఘం నాయకులు

అరకులోయ టౌన్: మండలంలోని పెదలబుడు, చినలబుడు పంచాయతీల పరిధి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మీ కోసం (పబ్లిక్ గ్రీవెన్స్ డ్రెసెల్ సిస్టమ్)లో సీపీఎం జిల్లా నాయకుడు పొద్దు బాలదేవ్ నేతృత్వంలో ఎంపీడీవో అడపా లవరాజు, తహసీల్దార్ ఎంవీవీ ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం బాలదేవ్ మాట్లాడుతూ సీపీఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా పెదలబుడు, చినలబుడు పంచాయతీలో పర్యటించి గుర్తించిన సమస్యలపై వినతి పత్రం సమర్పించామన్నారు. పార్టీ మండల నాయకులు తాంగుల హరి, కిల్లో సహదేవ్, ప్రకాష్, గిరిజనులు కేశవ్, కె.చిట్టిబాబు, కళ్యాణ్, బి. దయితరి, ముకుందు, జె. అర్జున్ పాల్గొన్నారు.